# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 22 ఆగష్టు 2024


## రికార్డులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలి-జేసి

**చాపాడు, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
రెవెన్యూ రికార్డులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ సూచించారు. బుధవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయాన్ని తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రకాల రెవెన్యూ అంశాలతో పటు, గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనులపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీంద్రారెడ్డి, డిప్యూటి తహసీల్దార్ యామిని, రీ సర్వే డిటి ప్రవీణ్, రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్ ప్రమీళ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్డీఓ కార్యాలయాన్ని ఎమ్మెల్యే వరద ఆకస్మిక తనిఖీ

**ప్రొద్దుటూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
ప్రొద్దుటూరు పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయాన్ని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయానికి వచ్చిన ప్రజలతో ఆయన మాట్లాడుతూ ఆర్డీఓ కార్యాలయ అధికారులు లేదా సిబ్బంది ఏదైనా లంచం తీసుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అలాంటివి ఏమైనా ఉంటే తన దృష్టికి తేవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలను ఇబ్బంది పెట్టే ఏ అంశంమైనా సహించేది లేదని అధకారులకు తనదైన శైలి లో ఆయన హెచ్చరించారు.



### అన్నమయ్య ప్రాజెక్టు వరద ప్రభావిత గ్రామాల్లో

# రీ సర్వే

- నష్ట పరిహారం రాకుంటే అందిస్తాం
- అందరికి న్యాయం చేసేందుకే రీ సర్వే
- కలెక్టర్ చామకూరి శ్రీధర్ వెల్లడి



**రాజంపేట అర్బన్, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
2021 నవంబర్ నెలలో అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్ డ్యాం కొట్టుకుపోయి సంభవించిన వరదల కారణంగా నష్టపోయిన ఐదు గ్రామాలలో మరళా రీ సర్వే చేయిస్తామని, ఎవరికి అన్యాయం జరగకూడదని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వెల్లడించారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్ రేపు పులపత్తూరు గ్రామం అరుంధతి వాడ, హరిజనవాడలలో జిల్లా కటెక్టర్ పర్యటించారు. వరతలలో దెబ్బతిన్న ప్రాంతాలను, ఇళ్లను, గ్రామ సమీపంలోని చెయ్యేరు పరివాహక ప్రాంతాన్ని, ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి బాధితులు ఎంతమంది, నష్టపరిహారం ఎంతమందికి అందింది, పునరావాసం నిమిత్తం ఎంతమందికి ఇళ్లు మంజూరు చేశారు. పూర్తి అయిన ఇళ్లు ఎన్ని, అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలు ఎన్ని, ఇంటి బిల్లులు చెల్లింపు, వ్యవసాయ ఉద్యానవన పంటల పరిహారం మంజూరు, రోడ్లు, నీటి సౌకర్యం తదితర అంశాలలో స్థానిక గ్రామస్థులు, అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పలు అంశాలలో తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. ప్రజల సమస్యలను ఓపికగా, సావధానంగా ఆలకించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఇంటి నిర్మాణాలకు సంబంధించి తమకు పూర్తి స్థాయి ఆర్థిక సహాయం అందలేదని, పలువురు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విశయమై ప్రతి లబ్దిదారుకు సంబంధించి ఎంత డబ్బు మంజూరు అయింది, ఇప్పటివరకు ఎంత మొత్తాన్ని వారి అకౌంట్లో జమ చేవారు. ఇంకెంత బిల్లు రావాల్సి ఉంది, ఏ కారణంగా పెండింగ్‌లో ఉంది, అలాగే ఇంటి నిర్మాణానికి సంబంధించి ఇప్పటివరకు ఎన్ని సిమెంట్ బస్తాలు ఇచ్చారు. ఎంత స్టీల్ ఇచ్చారు తదితర విశయాలతో ఐదు గ్రామాలలో గ్రామ సచివాలయంలో లబ్దిదారుల వివరాలను ప్రదర్శించాలని హౌసింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్నమయ్య ప్రాజెక్ట వరదల కారణంగా దెబ్బతిన్న ఐదు గ్రామాలలో మరలా రీ సర్వే చేయించి ఇంకను నష్టపరిహారం అందాల్సిన బాధితులు ఎవరైనా ఉంటే నమోదు చేయడం జరగుతుందన్నారు. ఉప ముఖ్యమంత్రి పర్యటకు సంబంధించిన ఏర్పాట్లు అన్నింటిని పకడ్బందిగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, పోలీస్ శాఖకు జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్‌కలెక్టర్ నైదియా దేవి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ రాజు, హౌసింగ్ పీడీ శివయ్య, తాసిల్దార్, ఎంపీడీఓ, హౌసింగ్, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్, పీఆర్, మండల స్థాయి అధికారులు, రెవెన్యూ, సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.





### బంగ్లాదేశ్‌లో హిందూవులపై దాడులను నిరసిస్తూ

# హిందూ ఐక్యతా ర్యాలీ




**ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
బంగ్లాదేష్‌లో హిందూవులపై జరుగుతున్న దాడులు నిరసిస్తూ బుధవారం ప్రొద్దుటూరులో హిందూ ఐక్యత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూవులందరూ పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. నామ ఎరుకలయ్య ఆశ్రమం దగ్గర నుంచి ప్రారంభమై వివిధ పురవీధుల గుండా శివాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. శివాలయం సర్కిల్ వద్ద మొత్తం గుమికూటి బంగ్లాదేష్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం విశ్వహిందూ పరిషత్, బిజెపి, భజరంగ్ దల్ మరియు హిందూ ధార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేష్‌లో హిందూ మహిళలపైన చిన్నారులపైన అతిపాశవికంగా దాడి చేస్తున్నారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్: జిల్ల అధ్యక్షుడు చీతిరాల నాగార్జున నావు, మారెళ్ల మల్లికార్జున రావు, బిజెపి పట్టణాధ్యక్షుడు వంకధార నరేంద్రరావు, గౌరి, శివశక్తి పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు తీగలు తగిలి విద్యార్థి మృతి

- మరో విద్యార్థికి తీవ్ర గాయాలు - విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యమే కారణం
- స్పెషల్ డ్రైవ్ ద్వారా విద్యుత్తు ప్రమాదాల నివారణకు కృషి - ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డి

**కడప క్రైం, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
విద్యుత్తు తీగలు తగిలి విద్యార్థి మృతి చెందిన ఘటన నగరంలోని బెల్లంమండిలో ఇంటర్నేషనల్ కల్యాణమండపం వద్ద చోటు చేసుకుంది. నగరంలోని విద్యాసాగర్ స్కూలులో 5వ తరగతి చదువుతున్న బెల్లంమండివీధికి చెందిన రహిమాన్(11) కు మరో విద్యార్థి షేక్ అద్నాన్(11)కు విద్యుత్తు తీగలు వేలాడుతుండడంతో పొరపాటు తీగలు తగలడంతో రహిమాన్ మంటలు చెలరేగి శరీరం కాలింది. అలాగే అద్నాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం తరలించడంతో చికిత్స పొందుతూ రహిమాన్ మృతిచెందాడు. విద్యుత్తు శాఖాధికారుల నిర్లక్ష్యంతో ఘటన చోటుచేసుకుందని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే మాధవిరెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డిలు పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వవారికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. బాధ్యులపై చర్యలు తీసుకొనేలా అధికారులతో చర్చించారు.



## నలుగురు యువకులు అరెస్టు

- 4 కిలోలు గంజాయి, 2 బైకులు, రూ.33వేలు నగదు స్వాధీనం



**ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
వైజాగ్ నుంచి ప్రొద్దుటూరుకు గంజాయి తెప్పించి చిన్న చిన్న పొట్లాలు కట్టి విక్రయిస్తున్న నలుగురు యువకులను బుధవారం పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ఎర్రగుంట్లకు చెందిన షేక్ అహ్మద్, మంజుల వేణు, షేక్ అజ్మతుల్లా, సలీంలు గంజాయి విక్రయిస్తుండడంతో వారి వద్ద నుంచి 4 కిలోలు గంజాయి, 2 బైకులు, రూ.33వేలు నగదు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ భక్తవత్సలం తెలిపారు. నిందితులను కోర్టుకు హాజరు పరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టుటౌన్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగువాడి ఆత్మగౌరవాన్ని నిలపడమే తెదేపా సంకల్పం

**జమ్మలమడుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
ప్రపంచంలోనే ఉత్తమ స్థానంలో తెలుగు వాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే తెదేపా సంకల్పమని జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి అన్నారు. బుధవారం టీడీపీ యాప్ యాక్టీవ్‌గా పనిచేస్తూ జమ్మలమడుగు నియోజకవర్గానికి చెందిన 30 మంది తెదేపా నాయకులు తెదపా కార్యాలయం నుంచి సీఎం నారా చంద్రబాబనాయుడు పంపిన ప్రశంసా పత్రాలను ఆయన వారికి అందజేశారు. ఽకూటమి ప్రభుత్వంపై బురజల్లే కార్యక్రమం కొనసాగుతోందని ఈ అబద్ధ ప్రచారాలు తిప్పి కొట్టి ప్రజలకు వాస్తవాలను తెలపాలని వారికి సూచించి వాస్తవాలను తెలియజేయడంలో మీరు నిరంతరం కృషి చేయాలని కోరారు.

# అస్తవ్యస్థంగా బద్వేలులో ట్రాఫిక్

:నడిరోడ్డుపైనే ఆటోలు :పట్టించుకోని అధికారులు



**బద్వేలు, ఆగస్టు 21(ప్రభాతవార్త):**
పట్టణంలో నాలుగురోడ్ల నుంచి 300 మీటర్లు కూడా లేని విస్తీర్ణంలో ట్రాఫిక్ అస్తవ్యస్థంగా తయారై ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంటే పోలీసులు మాత్రం ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. పోలీసులు ట్రాఫిక్‌పైన దృష్టిపెడుతున్నామని సిబ్బందిని నియమిస్తే ఆ సిబ్బంది రోడ్లపై తిరుగుతుంటారే గాని, రోడ్డుకు అడ్డంగా ఉన్న ఆటోలు, ఇతర వాహనాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో నడిరోడ్డుపై వాహనాలు హంగామా చేస్తున్నాయి. ప్రజలు రోడ్డుమీదకు వచ్చి నడవాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా ఆటో డ్రైవర్లకు నిబందనల విషయంలో అదికారులు ఎలాంటి ఆంక్షలు పెట్టకపోగా నిబంధనలపై దృష్టిపెట్టకపోవడంతో రోడ్డుపైనే ఆటోలు చేసే హంగామాతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతిరోజూ ఆటోలవలన చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదు. నడిరోడ్డుపై ఆటోలు అడ్డంగా పెట్టి ప్రయాణీకులను ఎక్కించుకోవడం, బాతాఖాని కొట్టడం లాంటివి చేయడం వలన ఇతర వాహనదారులకు ఇబ్బందిగా మారింది. గతంలో పోలీసులు ట్రాఫిక్‌పై దృష్టిపెట్టి ఉదయం, సాయంత్రం రద్దీగా ఉన్న మార్చ్ చేస్తూ సూచనలు ఇచ్చేవారు. ఇప్పుడు స్టేషన్‌ను వదిలి పోలీసు అధికారులు రాకపోవడమే కాకుండా వచ్చిన సిబ్బంది చూసి చూడనట్లు వ్యవహరించడం, కాలయాపన చేస్తూ ముందుకు సాగుతున్నారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో బద్వేలులో పూర్తిగా ట్రాఫిక్ స్తంబించి అస్తవ్యస్థంగా తయారవుతోంది. దీనికితోడు లైసెన్స్‌లు లేని ఎంతోమంది డ్రైవర్లు ఆటోలు నడుపుతూ హంగామా చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ నిద్రావస్థలో ఉన్నారు. ఇదిలా ఉంటే కుర్రకారు ద్వచక్రవాహనాలలో ముగ్గురిని ఎక్కించుకుని నడిరోడ్డుపై హంగామా చేయడమేకాకుండా కళాశాల వద్ద హంగామా చేస్తున్నా కూడా పోలీసులు పట్టించుకోవడంలేదు. ఇలాంటి అనేక కారణాల వలన బద్వేలులో ట్రాఫిక్ పూర్తిగా మారిపోయింది. అన్ని రోడ్లు తిరిగినా నాలుగు కిలోమీటర్లు కూడా లేని ట్రాఫిక్ వ్యవ స్థను పటిష్ట పరచడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. గతంలో చిన్న పిల్లలు, ద్విచక్ర వాహనాలు తీసుకుని బయటకు తీసుకు వస్తే వెంటనే పోలీసుస్టేషన్‌లో ఉంచి తల్లిదండ్రులకు సమాచారం అందించి మరోసారి పిల్లలకు వాహనాలు ఇస్తే మీపైనే చర్యలు తీసుకుంటామని కౌన్సిలింగ్ ఇచ్చి పంపేవారు. దీంతో కొద్దిగా ఆకతాయిల బెడద తగ్గేది. ఈ మధ్య కాలంలో అలాంటి చర్యలు లేకపోవడం వలన ఇష్టానుసారంగా వాహనాలలో హల్‌చల్ చేస్తున్నా పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఆటో డ్రైవర్లకు కూడా సరైన సూచనలు ఇవ్వకపోవడం వలన ట్రాఫిక్ పూర్తిగా ఇబ్బంది కలిగించేలా తయారైంది. ఇప్పటికైనా అధికారులు ట్రాఫిక్‌పై ప్రత్యేక చర్యలు తీసుకుంటే తప్ప లేకపోతే చిన్న చిన్న ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోవడమేకాకుండా ప్రజలకు ఇబ్బంది కలిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పలువురు అంటున్నారు.

## వైద్యురాలిని చంపిన వారిని కఠినంగా శిక్షించాలి

**జమ్మలమడుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
కలకత్తా నగరంలోని ఆర్‌జీకార్ ఆసుపత్రిలో వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ పట్టణ అధ్యక్ష, కార్యదర్శి దాసరి విజయ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం అంబేద్కర్ సర్కిల్ వద్ద సీఐటీయూ సభ్యుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్షుడు ఏసుదాసు, సీపీఎం పార్టీ కమిటీ సభ్యుడు వినయ్‌కుమార్, సీఐటీయూ మున్సిపల్ యూనియన్ వర్కర్స్ అధ్యక్ష, కార్యదర్శులు నాగన్న, ఎస్.శేఖర్, శివన్న, లక్ష్మీ, సరళ, జయలక్ష్మి, సుగుణమ్మ, పుల్లమ్మ, లక్ష్మీ, యరియమ్మ, విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ నాయకులు మద్దతుగా పాల్గొన్నారు.



## భారత్‌బంద్‌లో భాగంగా నిరసన కార్యక్రమం

**బద్వేలు అర్బన్, ఆగస్టు 21(ప్రభాతవార్త):**
భారత్‌బంద్‌లో భాగంగా మాల మహాసేన రాష్ట్ర నాయకత్వ పిలుపు మేరకు బద్వేలు పట్టణంలో స్థానిక మాలమహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి, నియోజకవర్గ అధ్యక్షులు బత్తెన పెద్ద వెంకటసుబ్బయ్యల ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. నెల్లూరు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అక్కడి నుంచి నాలుగురోడ్ల కూడలి వరకు వర్గీకరణకు వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంటులో చేసిన చట్టాలను సుప్రింకోర్టులో ప్రత్యేక చట్ట పరిధిలో వర్గీకరణ చేసి ఎస్సీ వర్గాలలో గొడవలకు కారకులయ్యారని, పార్లమెంటు చట్టాలను సుప్రింకోర్టు తీర్పును ఒకటిగా చేస్తూ కొన్ని రాజకీయ పార్టీలు నాయకులు చిచ్చు పెట్టారని, వర్గవిభేదాలకు దారితీస్తుందని, వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా మాలలలో ఉన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, మేధావులు కల్పించిఉకుని మాలల పోరాటానికి సంపూర్ణ మద్ధతు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహాసేన నాయకులు మురళి, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యులునారాయణ, ప్రజాసంఘ నాయకులు జకరయ్య, తిరుపాల్, వనం నరసింహులు, చెన్నయ్య, మునెయ్య, తిరుపాల్, మాజీ కౌన్సిలర్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.




### వైభవంగా శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి

# విగ్రహ ప్రతిష్ట కల్యాణోత్సవం



**చిట్వేలి, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
చిట్వేలి మండలం మంగళంపల్లి రహదారి శ్రీ స్తంభారాయస్వామి సమీపంలో సువిశాల ప్రాంగణంలో కాలజ్ఞాన బోధకుడు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాన్ని ఎగువపల్లి వాసి దర్మకర్త కట్టా రామ్మోహన్‌రావు సుందరంగా నిర్మించారు. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈశ్వరమ్మ, గోవిందమ్మ, సిద్దయ్యల విగ్రహాలను ప్రతిష్టించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. స్వయంగా కందిమల్లాయపల్లె పీఠాధిపతులు వెంకటాద్రి స్వామి, వవీర శివకుమార్ స్వాములు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మూడు రోజుల పాటు కోలాటం, చెక్కభజనలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పలువురు దాతల సహకారంతో మూడు పూటలా మూడు రోజులు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. శాసనసభ్యులు అరవ శ్రీధర్, నియోజకవర్గ టీడీపీ బాధ్య సతీమణి ముక్కా వరలక్ష్మి, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్‌రాయులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథం నాయుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త విశ్వేశ్వర నాయుడు స్వామి వారి కల్యాణంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, మండల వ్యాప్తంగా వేలాది మంది భక్తులు ఈ విశేష కార్యక్రమంలో పాల్గొన్నారు.



## 23న గ్రామ సభను విజయవంతం చేయండి

రామాపురం, ఆగస్టు 21, ప్రభాతవార్త:

రాష్ట్ర డిప్యూటీ సీఎం పంచాయతీరాజ్ శాఖామంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఒక రోజు జరిగే గ్రామ సభను మండలంలో విజయవంతం చేయాలని ఎంపీడీవో ఉపాధి హామీ ప్రాజెక్టు అధికారి సూర్యనారాయణరెడ్డి అన్నారు.

## నవంబర్ 28వ తేదీన ధనం త్వరి జయంతి

మైదుకూరు రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:

మానవుని పుట్టకతో పాటు అనారాగ్యోలు వెంటాడుతున్నాయి. ప్రతి జీవి తమ జీవన విధానాన్ని ప్రకృతి ప్రకారం నడుచుకుంటూ ప్రకృతి పరిరక్షణ దోహదపడుతూ ముందు తరాలకు ఆయిర్ ఆరోగ్యాలు కలిగిన జీవితాన్ని ప్రసాదిస్తున్నాయి. కాని మానవుడు మాత్రం ప్రకృతికి విరుద్దంగా నడుచుకుంటూ ప్రకృతి వినాశాన్ని కోరుకుంటూ ముందు తరాలకు జీవన ప్రయాణం కాలాన్ని తగ్గించుకుంటున్నారు. నవంబర్ 28వ తేదీన ధనంత్వరి జయంతిని పురస్కరించుకొని ధనంత్వరి ఆలయం శివాలయం మరియు ప్రకృతి పరిరక్షణ కేంద్రం మరియు శాస్త్రీయ విజ్ఞాన కేంద్రాన్ని శంకుస్థాపన జరుగుతుంది. ఈ కార్యక్రమునకు ప్రజలందరి సహకారం అవసరం మనస్పూర్తిగా మీ సహాయ సహకారాలు అందించాలని మైదుకూరు మండల విశ్వనాథపురం పంచాయతీలోని గ్రామ నివాసి మూర్తి వెంకటేశ్వర్లు కోరారు.

## జాతీయ అన్ని పరిశోధన స్థానం నుండి ఉత్తమ కెవికె అవార్డు

మైదుకూరు రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:



జాతీయ అరటి పరిశోధన స్థానం కింద 21-08-2024న 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అటారి జోన్ వై హదరాబాద్ కింద ఉన్న కృషి విజ్ఞాన కేంద్రాలు అరటి మీద రైతులకు చేసిన విస్తృత చర్యలు శిక్షిణా మరియు అవగాహన కార్యక్రమాలను గాను ఉత్తమ కెవికె అవార్డును కృషి విజ్ఞాన కేంద్రం ఒనిపెంట వారిని ఎన్నిక చేసుకోవడం జరిగింది. కృషి విజ్ఞాన కేంద్రం 2017 మీలో ఏర్పడినటి నుండి కెవికె శాస్త్రవేత్తలు అరటి మీద వివిధ రకాలైనా క్షేత్ర ప్రదర్శనలు ప్రదర్శన క్షేత్రాలను నిర్వహించారు ఈ విధంగా చేసినటువంటి చర్యలను గుర్తించి జాతీయ అరటి పరిశోధన స్థానం తిరుచిరాపల్లి క్షుణ్ణంగా పరిశీలించి మిగితా కెవికెల మీద ఉన్న ఉత్తమ సేవలను అందించినందుకు ఉత్తమ కెవికెగా ప్రకటించారు. కృషి విజ్ఞాన కేంద్రం ఒనిపెంట సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ ఎం.బాలకృష్ణ మరియు డాక్టర్ ఎస్ ఫిరోజ్ హుస్సేన్,శాస్త్రవేత్త ఉద్యాన విభాగం కెవికె ఒనిపెంట తరుపున ఈ అవార్డును డాక్టర్ త్రిలోచన్ మహాపాత్ర డైరెక్టర్, పి.పి.వి ఎఫ్ ఆర్ ఏ మరియు ఎక్స్ డైరెక్టర్ ఇ సి ఏ ఆర్, డాక్టర్ షేక్,ఎన్ మీరా డాఐరెక్టర్, ఏ టి ఏ ఆర్ ఐ,జోన్ ఎక్స్ డాక్టర్ సెల్వారాజన్, ఎన్ ఆర్ సి బి మరియు డాక్టర్ కె.వెంకట సుబ్రహ్మణ్యన్, డైరెక్టర్,ఏ టి ఏ ఆర్ ఐ-జోన్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును దక్కించుకున్నందుకు డాక్టర్ షేక్,ఎన్ మీరా కె వి కె శాస్త్రవేత్తలను ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మించిన కిసాన్ మేళాకు కెవికె పరిధిలో ఉన్న అరటి పండించే రైతు సోదరులు కూడా పాల్గొన్నారు. డాక్టర్ ఎం బాలకృష్ణ ఈ అవార్డు రావడం చాలా ఆనందకరంగా ఉందని మొదటిసారిగా వచ్చినందుకు కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీ విద్యాని శాస్త్రవేత్త విస్తరణ విభాగం మరియు డాక్టర్ బి ఎన్ కాంతి శ్రీ శాస్త్రవేత్త విస్తరణ విభాగం మరియు డాక్టర్ బి ఎన్ కాంతి శ్రీ శాస్త్రవేత్త గృహ విజ్ఞాన విభాగం వారికి మరియు రైతు సోదరులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ శాస్త్రవేత్తల మీద మరింత బరువు బాధ్యతలు పెరిగాయని తెలియజేశారు.

## 23న గ్రామ సభలు

చిన్నమండెం, ఆగస్టు 21, ప్రభాతవార్త :

చిన్నమండెం మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో ఈనెల 23వ తేదీ నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ దివ్య తెలిపారు. ఈ గ్రామ సభలకు పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు, ఎన్ఆర్జిఎస్ సిబ్బంది, సర్పంచులు తప్పక హాజరు కావాలని ఆమె తెలియజేశారు. ఎన్ఆర్జిఎస్ ద్వారా గ్రామాలలో అభివృద్ధి పనుల గుర్తింపై ఈ సభలలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ గ్రామ సభలు 23వ తేదీ 10 గంటలకు బోనమల, చిన్నర్సుపల్లె, దేవగుడిపల్లె, దిగువగొట్టివీడు, కేశాపురం, కొత్తపల్లె, టి. సాకిబండ, 12 గంటలకు సి. పోలిమేరపల్లె, చిన్నమండెం, కలిబండ, పడమటికోన, 2 గంటలకు మల్లూరు, వండాడి గ్రామాలకు ఈ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



బద్వేలు అర్బన్, ఆగస్టు 21(ప్రభాతవార్త):

డ్రగ్స్ రహిత సమాజంకోసం అందరం పాటుపడదామని బద్వేలు అర్బన్ ఎస్ఐ రవికుమార్ పిలుపునిచ్చారు. డీవైఎఫ్ఐ జిల్లా కమిటి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ముద్రించిన పోస్టర్‌ను బుధవారం స్థానిక అర్బన్ పోలీసుస్టేషన్ ఆవరణలో ఆవిష్కరించారు. అనంతరం ఎస్ఐ రవికుమార్ మాట్లాడుతూ యువత మత్తు, మాదక ద్రవ్యాలవంటి వాటి జోలికి వెళ్ల వద్దని వాటికి దూరండాలన్నారు. చెడు వ్యసపాలకు అలవాటుపడి తమ జీవితాలను నాశనం చేసుకోరాదన్నారు. ఇప్పటికే జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల వంటి వాటిని అరికట్టడానికి పోలీసు యంత్రాంగం ఉక్కుపాదం మోపామన్నారు. యువత చెడువ్యవసనాలవైపు వెళ్లకుండా డ్రగ్స్ రహిత ఉద్యమంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న డీవైఎఫ్ఐ సంఘానికి ఆయన అభినందనలు తెలిపారు. అలాగే మత్తు పదార్థాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు చేపడతమని అన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చిన్ని మాట్లాడుతూ యువత డ్రగ్స్, మత్తు పదార్థాల నుంచి మంచివైపు నడిపించేందుకు డీవైఎఫ్ఐ అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. డ్రగ్స్ రహిత సమాజంకోసం అందరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ నాయకులు మస్తాన్ షరీఫ్, ఎస్‌కే. ఆదిల్, ఖలీల్, ఎస్‌కే.షబ్బీర్, మహిళా కో కన్వీనర్‌లు, నాగలక్ష్మి, నాగేశ్వరి, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## మల్లకత్తువ సమీపంలో కారు, ద్విచక్ర వాహనం ఢీ

పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 21(ప్రభాతవార్త):



పోరుమామిళ్ల మండలం మల్లకత్తువ సమీపంలో బుధవారం కారు, ద్విచక్రవాహనం ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు కాగా 108 అంబులెన్స్ ద్వారా గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిని మెరుగైన వైద్య చికిత్స కోసం కడపకు తరలించారు.

## ఉపాధి హామీ చరిత్రలో అత్యల్ప రికవరీ



తంబళ్లపల్లె, ఆగస్టు 21, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో 2023-24 ఆర్థిక ఏడాదిలో 1445 పనులకు గాను రూ.10.38 కోట్ల కూలీల వేతనాలు, మె టీరియల్, చెల్లింపులు జరిగాయి. ఈ పను లపై మంగళవారం జరిగిన సామాజిక తని ఖీ గ్రామ సభలో ఉన్నతాధికారులు చేసిన బహిరంగ విచారణలో రూ.86,987 రి కవరీ, రూ.49వేలు జరిమానా రపంలో వ సూలు చేశారు. తంబళ్లపల్లె జాతీయ ఉపా ధి హామీ తనిఖీ చరిత్రలో తక్కువ సొమ్ము రికవరీ కావడం ఇదే తొలిసారి. సామాజిక తనిఖీ గ్రామ సభ మంగళవారం రాత్రి 8 గంటల వరకు కొన సాగింది. ఆడిట్ అధికారులు ఉపాధి పనుల నివేదికలు సభకు వివరించారు. పీడీ మద్దిలేటి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు జరిగే చోట పనులకు సంబంధించి సూచిక బోర్డులు కచ్చితంగా ఏర్పాటు చేయా లన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని సూచించారు. ఈ సామా జిక తనిఖీ గ్రామసభలో ఏపీడీలు మధుబాబు, రవికుమార్, డీపీఎం ధర్మరాజు, ఎంపీడీవో సురేంద్రనాథ్, ఏపీవో అంజనప్ప, ఈసీ రామన్న, ఎంపీపీ అనసూయ, టీడీపీ నాయకులు రెడ్డప్పరెడ్డి, సిద్దమ్మ, తులసీ ధర్ నాయుడు, ఉపాధి హామీ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# పర్యావరణానికి మేలు చేస్తూనే..




తక్కువ ధరకే వస్తున్నాయని కొనడం.. ఆపై బోర్ కట్టేసింది, ఇదిప్పుడు ఫ్యాషన్ కాదు అని పక్కన పెట్టేయడం. చాలామంది చినగకపోయినా దుస్తులు పక్కన పడేయడానికి ప్రధాన కారనాలు ఇవేనట! ఇలాగైతే భూమిపై బోలెడు వృథా పేరుకుంటుందిగా? ఇక డిజైనర్లు, వస్త్ర పరిశ్రమల నుంచి వచ్చే వృథి సంగతి సరే సరి! దీన్ని అరికట్టాలనుకుంది **అషితా సింఘాల్.** పర్యా వరణానికి మేలు చేస్తూనే రూ.కోట్లనూ సంపాదిస్తోంది. ఉమ్మడి కుటుంబం. దీంతో అషితాకి ప్రతి వస్తువునీ జాగ్రత్తగా వాడుకోవడం చిన్నప్పటి నుంచే అలవాటైంది. ఇంట్లో చిన్నది. మురిపెంగా అన్నీ నేర్పేవారు. అలా గార్డెనింగ్ మెలకువలు నేర్చుకున్న తనకు పర్యావరణంపైనా ప్రేమ ఏర్పడింది. ఈమెది ఢిల్లీ. బీకాం ఆనర్స్ పూర్తయ్యాక పెరల్ యూనిర్సిటీ నుంచి ఫ్యాషన్ డిజైనింగ్‌లో పిజిలో చేరింది. అప్పుడే నేర్చుకునే క్రమంలో ఎంత వస్త్రం వృథా పేరిటచెత్తబుట్ట పాలవుతోందో అర్థమైంది. ఇక ఫాస్ట్ ఫ్యాషన్‌ఎంత చెత్తకు కారణమవుతోందో చూడా గ్రహించింది. దీనికి ఏదైనా పరిష్కారం కనుక్కోవాలి అనుకుంది. అషిత. సరిగా అప్పుడే ఆమెకు అమెరికాలోని 'లారెట్ ఇంటర్నేషనల్ యూని వర్సిటీ నెట్‌వర్క్' నిర్వహించే ఫ్యాషన్ పోటీలో పాల్గొనే అవకాశం వచ్చింది. దీనిలో ప్రపంచవ్యాప్తంగా ఫ్యాషన్ విద్యార్థులు పాల్గొంటారు. గెలిచినవారికి పెద్ద మొత్తంలో స్పాన్సర్‌షిప్‌తోపాటు వ్యాపారం నిర్వహించుకోవడానికి అవసరమైన మెంటార్‌షిప్ కూడా దొరుకుతుంది.

**ఆ తికమకలో ...** సమస్యల్లా.. ఏం చేయాలనే!

ఓ వైపు పెరుగుతున్న వృథా ఆమె బుర్రను తొలిచేస్తోంది. మరోవైపు వచ్చిన అవకాశాన్ని అందుకుని నిరూపించుకోవాల్సిన పరిస్థితి. ఆ తికమకలో ఉండగా.. పడేసే ఆ వస్త్రాల ముక్కలతోనే ఏదైనా చేస్తే అన్న ఆలోచన వచ్చింది. ఆలోచన రావడం తడవు డిజైనర్లు, నేతకారులు, వస్త్ర తయారీ సంస్థలను కలిసింది. ఏదో హాబీ కోసం చేస్తున్నావు. కొద్దిరోజుల్లో నువ్వే ఆలోచన మానుకుంటావనేవారు. కానీ తను పట్టు వదల్లేదు. నోయిడాలో చిన్న గది అద్దెకు తీసుకొని అయిదు గురు సహాయకులు, ఇద్దరు నేతకారులను నియమించుకుంది. వస్త్ర వృథాని తీసుకొచ్చి నేతకారులతో నేయించడం, ప్యాచ్‌ల్లా కుట్టించడం లాంటివి చేసేది. వాటితో దుస్తులు డిజైన్ చేసి, అంతర్జాతీయ పోటీలో రెండో స్థానంలో నిలవడమే కాదు, రూ.20 లక్షలు నగదు బహుమతినీ అందుకుంది. ఆ మొత్తంతో 2018లో 'పైవాండ్ స్టూడియో' ప్రారంభించింది.

సేకరించిన వస్త్రాన్ని రంగు, మెటీరియల్ ఆధారంగా వేరు చేస్తాం. వాటిని నేతకారులతో తిరిగి నేయిస్తాం. దాంతో వస్త్రాలు, బ్యాగులు, జాకెట్లు వగైరా రూపొందించి అమ్ముతున్నాం. విదేశీ ఫ్యాషన్ షోల్లోనూ పాల్గొన్నా. ఫ్యాషన్, ఇంటీరియల్ డిజైనర్లకు వస్త్రాలనూ అమ్ముతున్నాం. ఇప్పుడు నా దగ్గర 35 మంది పనిచేస్తున్నారు. గత ఏడాది టర్నోవర్ రూ.కోటికిపైనే! దానికంటే పర్యావరణానికి మేలు చేస్తున్నా అన్నది ఎక్కువ ఆనందాన్ని స్తోంది. 30వేల కేజిల వృథాని వస్త్రంగా మార్చాం. కొన్ని వేల లీటర్ల నీటిని ఆదా చేయగలిగా'మంటోన్న అషిత 2021లో ఫోర్బ్స్ 30 అండర్ 30, ఈ ఏడాది ఫోర్బ్స్ ఆసియా 30 అండర్ 30 జాబితాల్లో చోటునీ సంపాదించింది.



# వృత్తి నైపుణ్యాలు నేర్పుతూ..



అన్నం పెడితే ఆ రోజుకు వాళ్ల పొట్ట నిండుతుంది. అదే వాళ్లకు వృత్తి నైపుణ్యాలు నేర్పిస్తే.. జీవితాంతం ఆ ఆసరాతో బతుకుతారు అంటారు ఓర్నా సంస్థ వ్యవస్థాపకురాలు **జుంకీ అయ్యంగార్.** మహారాష్ట్రలోని నిరక్షరాస్యులైన గ్రామీణ మహిళలకు జూట్, కాంతా ఎంబ్రాయిడరీతో గృహోపకరణాలూ, యాక్సెసరీల తయారీలో శిక్షణ ఇచ్చి, అనేకమంది మహిళలను ఉపాధి బాట పట్టిస్తోందీమె. ఓర్నీ.. నా భావోద్వేగంలోంచి వచ్చిన ఆలోచన. రోజూ మా ఇంటి ముందు నుంచి సుందర్‌బాయి అనే మహిళ కట్టెల మోపు తలపై పెట్టుకుని వెళ్తుండేది. వెళ్తూ వెళ్తూ చిరువ్వుతో పలకరించేది. నేను మధ్య తరగతి కుటుంబంలో పుట్టినా అదృష్టం కొద్దీ బాగా చదువుకునే అవకాశం వచ్చింది. ఆమెకు ఆ అవకాశం రాక అలా ఉండిపోయింది. అందుకే అలాంటి వారికి ఏదైనా చేయాలనుకున్నా. 57 ఏళ్ల వయసులో 2018లో 'ఓర్నా' ఎంటర్‌ప్రైజ్‌ను ప్రారంభించా. ఇది నా జీవితానికి సరికొత్త అర్థాన్ని ఇస్తుందని భావించా' అంటారు 63 ఏళ్ల జుంకీ. రాజీలేకుండా... కొత్తగా నేర్చుకున్న వాళ్లయినా సరే.. నాణ్యత, డిజూనుల్లో రాజీ పడకుండా, గంటల కొద్దీ సమయం వెచ్చించి ఓపిగ్గా నేర్పిస్తున్నారు మరి.. పర్యావరణానికీ హానికలగకూడదు కదా! అందుకే స్క్రాప్ తోనూ ఉత్పత్తులు తయారుచేస్తున్నారు. ప్యాకేజింగ్ కోసం కూడా అప్‌సైకిల్ చేసిన చీరలనే ఉంచితే మంచి ఆదరణ లభించింది. సోషల్ ఇంపాక్ట్ వర్క్, మార్కెట్ ఇంక్యుబేటర్‌గానూ ఎంపికైంది. అందులోని రెండు ఉత్పత్తులు 'ది బెస్ట్ న్యూ ప్రొడక్ట్'గానూ ఎంపికయ్యాయి. అంతేకాదు, గ్రామీణ వ్యాపారుల సాధికారత కోసం పుణెలో జరిగే భీమతడీ యాత్రకూ 'ఓర్నా' డిజైన్లు ఎంపికయ్యాయి. గతేడాది ఈ ఉత్పత్తులను హైదరాబాద్, ఢిల్లీలో ఎగ్జిబిషన్లలోనూ ప్రదర్శనకు ఉంచారు. బొటిక్‌లకూ, విదేశాకు ఎగుమతి చేస్తూ, ఏటా రూ.10-12 లక్షల టర్నోవర్ సాధిస్తున్నారు. ఎంబ్రాయిడరీ మాత్రమే కాకుండా, ఆర్డర్లను మేనేజ్‌చేయడం, ఫొటోగ్రఫీ, అకౌంట్లు చూసుకోవడం, కస్టమర్లతో మాట్లాడడం, వంటి నైపుణ్యాలను మహిళలకు నేర్పిస్తూ ఆర్థిక స్వేచ్ఛ ఉండేలా చూస్తున్నారు జుంకీ.

## విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను పరిశీలించిన సెంట్రల్ పరిశీలకులు

బద్వేల్,ఆగష్టు21,ప్రభాతవవార్త :

మండలంలోని చింతలచెరువు విలేజ్ హెల్త్ క్లీనిక్‌లో బుధవారం ఉదయం సెంట్రల్ పరిశీలకులు ఇంద్రయాని, నైటింగేల్‌లు రికార్డులు పరిశీలించారు. క్లీనిక్ విధులలో ఉన్న సిహెచ్ఓ భవాని, ఏయస్‌యం గీత, వైద్య సిబ్బంది బాలరాని, రాజమ్మలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ రికార్డులు టిబి, లెప్రసి రికార్డులను పరిశీలించారు. రోగులకు చికిత్స మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అ సందర్భంగా వారు మాట్లాడుతూ రికార్డుల వివరాలను రోగులకు అందిస్తున్న చికిత్స విధానం సంతృప్తిగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమమంలో తొట్టివారిపల్లి వైద్య అధికారి వినయ్ కుమార్ సిహెచ్ఓ చంద్రావతి సూపర్‌వైజర్ వెంకటమ్మ, సీహెచ్ఓలు వీణా, హర్షిత, సుభలేఖ, ప్రభావతి, సుస్మిత, శిరీషా, జ్యష్టా, ఏయన్‌యం వాణి పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపండి

తంబళ్లపల్లె, ఆగస్టు 21, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఉక్కుపాదం మోపాలని ఎస్సై లోకేష్‌రెడ్డికి ములకలచెరువు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజా రమేష్ సూచించారు. బుధవారం ఆయన తంబళ్లపల్లె పోలీసు స్టేషన్‌ను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ రికార్డులు, పోలీసుల పనితీరు, నేరస్తుల వివరాలపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మారుమూల గ్రామాల్లో నాటు సారా తయారీ,కర్ణాటక అక్రమ మద్యం, ఇసుక అక్రమ రవాణాపై నిఘా పెంచాలన్నారు. గ్రామాలలో సమస్యల పరిష్కారానికి సంబంధిత పోలీసులు సహకారంతో కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట ఎస్సై లోకేష్‌రెడ్డితో పాటు పోలీసు స్టేషన్‌సిబ్బంది పాల్గొన్నారు.

## హియరన్ చైన్‌స్నాచింగ్ గ్యాంగ్ అరెస్టుతో ఉలిక్కిపడ్డ కలికిరి

కలికిరి, ఆగస్టు 21, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మరియు డీఎస్పీ రామచంద్రారావు ఆదేశాల మేరకు సీఐ చంద్రశేఖర్ పర్యవేక్షణలో రాయచోటి అర్బన్ ఎస్సై ఎం.భక్తవత్సలం ఈనెల 21న రాయచోటిలో హియరన్ చైన్‌స్నాచింగ్ గ్యాంగ్‌ను అరెస్టు చేసి వారి వద్ద నుంచి బంగారు నగలు స్వాధీనం చేసుకోవడం వారు కలికిరి మేజర్ పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్నారనే సమాచారం బుధవారం బయట పడడంతో కలికిరి మండల ప్రజలు ఒక్క సారిగా ఉలిక్కిపడ్డారు. రాయచోటిలో ఈనెల 6వ తేదీ భాగ్యలక్ష్మి అనే మహిళ వాకింగ్ వెళ్తుండగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంలో వెళ్తూ ఆమె మెడలో ఉన్న చైను లాక్కెల్లారు. బుధవారం తమిళనాడుకు చెందిన వీరన్ చైన్ స్నాచింగ్ గ్యాంగ్‌కు చెందిన యానస్ హుసేన్ అలీ, అసన్ వారిని పోలీసులు పట్టుకొని విచారించగా వారు ఇటీవల పుంగనూరు, రాయరూర్‌లో జరిగిన చైన్‌స్నాచింగ్ కేసుల్లో చోరీలు చేసినట్లు ఒప్పుకున్నారు. వారి నుంచి 45 గ్రాములు బంగారు చైను, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులను రాయచోటి పోలీసులు అరెస్టు చేశారు. ముద్దాయిలు గాంధీనగర్ సింబాట, వెలకొట్టి చాయలకుట్టి తిమిళనాడు రాష్ట్రం చెందిన వారుగా తెలిపారు. నిందితులిద్దరు కలికిరి ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటూ చైన్‌స్నాచింగ్‌కు పాల్పడుతు ఇంత వరకు ఇంటలిజెన్స్, స్పెషల్ బ్రాంచి పోలీసులు వారిపై నిఘా ఉంచి వారిని గుర్తించకపోవడం నిఘా పోలీసుల వైఫల్యం చర్చ జరుగుతోంది. జిల్లాలోనే ఇప్పటికే చైన్‌స్నాచింగ్ చోరీలు జరిగాయి. గ్యాంగ్ కలికిరి మండల కేంద్రం ఇందిరమ్మ కాలనీలోనే ఉండడం వారి సమాచారాన్ని నిఘా పోలీసులు గుర్తించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే కలికిరిలో చైన్ స్నాచింగ్ చోరీలు జరిగాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి నిఘా పోలీసులను అప్రమత్తం చేసి ఇలాంటి గ్యాంగ్‌పై అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఇటీవల కలికిరి సీఐగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి తన సిబ్బందితో చోరీలపై ప్రత్యేక చొరవ తీసుకొని రాత్రివేళల్లో గస్తీలు ముమ్మరం చేసి ప్రత్యేక చర్యలు చేపట్టారు. కలికిరి మండల కేంద్రంలో చోరీలు శాతం తగ్గింది. కానీ కలికిరి మండలంలో రాయచోటిలో హియరన్ చైన్‌స్నాచింగ్ నిందితులు దొరకడం వారు మండల కేంద్రంలో నివాసం ఉండడం చర్చనీయాంశంగా మారింది. ఇలాంటి గ్యాంగ్‌లపై ప్రత్యేక నిఘా పెట్టాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.

## ఈనెల 24న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మినీ జాబ్ మేళా

రాయచోటి, ఆగస్టు 21, ప్రభాతవార్త:

ఈనెల 24న రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉదయం 10 గంటలకు మినీ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, డిగ్రీ ఆపై చదివిన విద్యార్థులు వారి విద్యార్హత పత్రాలతో, 2 పాస్‌పోర్టు ఫొటోలు తీసుకొని ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు.

## సీఐ వెంకటేశ్వర్లను సన్మానించిన పస్తం అంజి

కడప కార్పొరేషన్, ఆగస్టు 21, ప్రభాతవార్త:



కడప తాలూకా పోలీసు ఠాణా సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లును బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పస్తం అంజి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. సీఐని కలిసిన వారిలో చంద్రారెడ్డి, లక్ష్మయ్య ఉన్నారు.

## భారత్ బంద్ విజయవంతం

కడప కార్పొరేషన్, ఆగస్టు 21, ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బహుజన సంఘ ఐక్యవేదిక పిలుపు మేరకు భారత్ బంద్‌లో పాల్గొని విజయవంతం చేసిన వారందరికి బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య ధన్యవాదాలు తెలిపారు. బుధవారం కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు నినాదాలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్నదమ్ముల్లా ఉన్న మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టి విడదీసి పాలించు అనే పద్ధతిని కొంత మంది రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న కుట్ర అన్నారు. 341 ఆర్టికల్ ప్రకారం ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణకు పూర్తి వ్యతిరేకమన్నారు. ఎస్సీ వర్గీకరణ ముసుగులో క్రిమీలేయర్ అనే పద్ధతి ద్వారా మొత్తంగా రిజర్వేషన్లు ఎత్తివేయాలని కుట్ర పన్నుతున్నారన్నారు. ఈ విషయాన్ని మాదిగ సోదరులు అర్థం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శరత్‌బాబు, జిల్లా అధ్యక్షులు బత్తల శివ, యూత్ నాయకులు సాగర్, డేవిడ్, బహుజన సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలల విద్యార్థులకు క్రీడా ప్రతిభా అవార్డులు

కడప కార్పొరేషన్, ఆగస్టు 21, ప్రభాతవార్త:



2023-24 సంవత్సరానికి గాను జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు క్రీడా ప్రతిభా అవార్డులు దక్కాయి. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొన్న క్రీడాకారులకు వచ్చిన పాయింట్ల ఆధారంగా 8 ఉన్నత పాఠశాలలు దరఖాస్తు చేసుకోగా, అందులో 5 ఉన్నత పాఠశాలలకు అవార్డులు దక్కాయని జిల్లా స్కూలు గేమ్స్ కార్యదర్శి బి.అరుణకుమారి, బి.శివశంకర్‌రెడ్డిలు తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ, జిల్లా స్కూలు గేమ్స్ కార్యదర్శి అరుణకుమారి కమిటీ సభ్యులు జిలానీ బాషా, శివశంకర్‌రెడ్డి, ప్రవీణ్ కిరణ్; జేడీఎల్ వసంత్‌ల ఆధ్వర్యంలో స్కూలు ఎక్సలెన్స్ క్రీడా ప్రతిభా అవార్డులకు ఎంపిక చేశారు. కడప మున్సిపల్ హైస్కూలు మెయిన్ 1040 పాయింట్లతో మొదటి స్థానం, ప్రొద్దుటూరు డీబీసీఎస్ మున్సిపల్ హైస్కూలుకు 174 పాయింట్లతో 2వ స్థానం మైదుకూరు జడ్పీహెచ్‌ఎస్ బాయ్స్ 172 పాయింట్లతో 3వ స్థానం, చెన్నూరు మండలంలోని రామనపల్లి జడ్పీహెచ్‌ఎస్‌కు 146 పాయింట్లు దక్కాయి. ఎర్రగుంట్ల జెడ్పీహెచ్‌ఎస్ బాలురు 137 పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచారు.

## బీజేపీలో బీరం సుబ్బారెడ్డి

కడప వైద్యవిభాగం, ఆగస్టు 21, ప్రభాతవార్త:

బీజేపీలో బుధవారం బీరం శ్రీధర్‌రెడ్డి విద్యా సంస్థల ఛైర్మన్ బీరం సుబ్బారెడ్డి విజయవాడలో కడప జిల్లా ఉపాధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షుల ద్వారా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి అందజేయడం జరిగింది.

## ఉపాధ్యాయుడు ఆదినారాయణరెడ్డిని సస్పెండ్ చేయాలి

కడప వైద్యవిభాగం, ఆగస్టు 21, ప్రభాతవార్త:

పాఠశాల విద్య పూర్వ ఆర్జేడీ రాఘవరెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమాల ఆరోపణలపై విచారణ సందర్భంగా చోటు చేసుకున్న సంఘటనలో ఓబులవారిపల్లె మండలం మంగంపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసు కోవాల్సిందేనని పాఠశాల విద్య ఆర్జేడీ కార్యాలయ పరిపాల నాధికారి అరుణ్‌కుమార్‌ను హ్యూమన్ రైట్స్ స్టూడెంట్ సెల్ అన్నమయ్య జిల్లా శాఖ అధ్యక్షుడు శెట్టిపల్లె సాయికుమార్ డిమాండ్ చేశారు.




**WANTED**

B.Tech EEE Along with Diplama
EEE: BC-E for the Post of High Skilled Contract Labour.
**Contact**
**M/s SN CONSTRUCTIONS Kadapa.**

## వెలుగుస్కూల్‌లో జాతీయ వృద్దుల దినోత్సవం

మదనపల్లె, ఆగస్టు 21 ప్రభాతవార్త :



మదనపల్లెలోని అమ్మచెరువుమిట్ట వద్ద వెలుగుస్కూల్‌లో జాతీయ వృద్దుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాయి ఇంటర్‌నేషనల్ వాటర్ ప్రూపింగ్ కాంట్రాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, సతీమణి సునీత, వెలుగు సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు. వెలుగు వృద్దాశ్రమంలో సోషల్‌వర్కర్ గీత మాట్లాడుతూ వృద్యాప్తం అనేది మనిషికి పసితనం వంటిదని, ఆత్మీయ స్పర్శ కోసం పరితపించే మనసు ఉంటుందని తదెలిఆపరు. వాటర్ ప్రూపింగ్ కాంట్రాక్టర్ నారాయణరెడ్డి, సునీతల వివాహదినం సందర్భంగా వెలుగు సంస్థకు విచ్చేసి చిన్నారులకు, వృద్దులను ప్రేమతో పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకొన్నారు. వృద్దులందరికి బెడ్‌షీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, సోసల్ వర్కర్‌గీత, వెలుగు సిబ్బంది, స్వీటీ, చిన్నారులు, వృద్దులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలర్ గ్రానైట్ మైన్‌పై ప్రజాభిప్రాయ సేకరణ

మదనపల్లె, ఆగస్టు 21 ప్రభాతవార్త :




మండలంలోని కోటవారిపల్లె పంచాయితీ ఉదుంవారిపల్లె సమీపంలో ఏర్పాటు చేయనున్న మంజునాథ్ రాక్స్ కలర్ గ్రానైట్ మైన్ కోసం బుధవారం ఏపి కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. మైన్ ప్రతిపాదిత స్థలంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి డిఆర్‌ఓ సత్యనారాయణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జిల్లా అధికారి శ్రీనివాసరావు, తహశీల్దార్ ఖాజాబీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ సత్యనారాయణ మాట్లాడుతూ మదనపల్లె గ్రామం (కోటవారిపల్లె) పంచాయితీ సర్వేనెం.350లో 6.726 హెక్టార్లు విస్తీర్ణంలో రూ.60లక్షల వ్యయంతో మంజునాథ్ రాక్స్ యాజమాన్యం క్వారీ నిర్వహించేందుకు ధరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇందులో భాగంగా క్వారీ ఏర్పాటుపై గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయో అడిగి తెలుసుకుంటున్నామన్నారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామస్థులు తెలపాలన్నారు. దీనిపై గ్రామ నాయకులు నారాయణస్వామి, ఉపసర్పంచ్ నందకుమార్‌లు మాట్లాడుతూ గ్రామంలో వాటర్‌ప్లాంటు ఏర్పాటుతో పాటుగా రోడ్లు దెబ్బతినకుండా క్వారీ యాజమాన్యం చర్యలు తీసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. స్థానికంగా ఉన్న యవతకు క్వారీలో వారి ప్రతిభ ఆధారంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.

## ఎస్‌సి వర్గీకరణపై పోరాటం ఆగదు

రామసముద్రం, ఆగస్టు 21 ప్రభాతవార్త :



ఎస్‌సి వర్గీకరణపై పోరాటం ఆగదంటూ మండల మాలమహానాడు అధ్యక్షులు క్రిష్ణప్ప అన్నారు. బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి భారత్ బంద్‌ను శాంతియుతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్‌సి వర్గీకరణపై రాష్ట్రాలకు అధికారం లేదని పార్లమెంటులో ఆమోదం తెలపాలన్నారు. ఎస్‌సిలను విడగొట్టి వర్గీకరణ చేస్తామని తెలుపుతున్నారని 341 ఆర్టికల్ ప్రకారం వర్గీకరణ జరగదని తెలిపారు. వర్గీకరణ పార్లమెంటు ఆమోదంతో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలనో మాలమహానాడు నాయకులు క్రిష్ణప్ప, భాస్కర్, మెకానిక్ వెంకటేష్, శివ, రమణప్ప, శేషాద్రి, నరసింహులు, పవనఖ్, జైరాజు, బాలాజి, అరికల రామాంజులు, మల్లి నరసింహులు, శివ, హరి, సోము నారాయణ, మాలమహానాడు సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులకు గ్రామసభలు

రామసముద్రం, ఆగస్టు 21 ప్రభాతవార్త :

జాతీయ గ్రామీణ ఉపాధి పథకం సంచాలకులు ఆదేశాల మేరకు ఈనెల 23న గ్రామ పంచాయితీలో ఉపాధి పథకం కింద జరిగే వివిధ పనుల కోసం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించేలా చర్యలు తీసుకొంటున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ కార్యదర్శులు మూడు రోజులు ముందుగా దండోరా వేయించాలన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొనే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకంలో గతంలో చేసిన అభివృద్ధి పనులను ప్రస్తుతం జరుగుతున్న అభివృదిపనులు చదివి వినిపించాలన్నారు. ఇక ముందు చేపట్టబోయే పనులను గ్రామ సభ మినిట్స్ నందు నమోదు చేయాలన్నారు.

## వలలో చిక్కిన 15కిలోల చేప



రామసముద్రం, ఆగస్టు 21 ప్రభాతవార్త :

మండలంలోని ఊలపాడు పంచాయతీలోని చెరువులో 15కిలోల చేప చిక్కింది. బుధవారం వేకువజామున భారీ వర్షం పడింది. కురిసిన వర్షానికి చెరువులోనికి కొత్తనీరు రావడంతో గ్రామంలోని యువకులు చేపలు పట్టడానికి చెరువుకు వెళ్ళారు. చెరువులో వలవేయగా వలలో ఓ పెద్ద చేప పడింది. చేపను తూకం వేయగా 15కిలోల బరువు ఉన్నట్లు తెలిపారు.

## ఎస్‌ఈబి స్టేషన్ తనిఖీ చేసిన కమీషనర్ విజయశేఖర్

మదనపల్లెక్రైం, ఆగస్టు 21 ప్రభాతవార్త :



మదనపల్లె ఎస్‌ఈబి పోలీస్‌స్టేషన్‌ను అనంతపురం నోడల్ అధికారి, డిప్యూటి కమీషనర్ టి.విజయశేఖర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ రికార్డులు, కేసుల్లో పట్టుబడిన వాహనాలు, ప్రాపర్టీని తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. డిప్యూటి కమీషనర్ విజయశేఖర్ వెంట మదనపల్లె ఎస్‌ఈబి సిఐ రమేష్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## మిట్స్‌లో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం

కురబలకోట, ఆగస్టు 21 ప్రభాతవార్త :



మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలనో మహిళల ఆరోగ్యం, పరిశుభ్రత, భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు జీవితంలోని ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించడానికి రూపొందించబడిన ప్రఖ్యాత బిహేవియరల్ థెరపిస్టు డాక్టర్ టి.అనపమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం,భద్రత అనేవి మూడు ప్రధాన అంశాలపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలన్నారు. వ్యక్తిగత ఆరోగ్యం ప్రాధాన్యం మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామం ప్రాముఖ్యతగురించి అనపమ విద్యార్థినులతో చర్చించారు. మహిళలు ఎలాంటి ఒత్తిడినైనా సులభంగా జయించాలని వాటికి కావాల్సిన టిప్స్‌ను విద్యార్థులకు తెలిపారు. ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని చేర్చుకోవాలని ఆమె తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ విభాగాధిపతి డాక్టర్‌కె.చొక్కనాథన్, కోఆర్డినేటర్లు ఆర్.ధనలక్ష్మి, డాక్టర్ కె.హేమలతలు పాల్గొన్నారు.

## గాలికుంట వ్యాధికి టీకాలు

నిమ్మనపల్లె, ఆగస్టు 21 ప్రభాతవార్త :



నిమ్మనపల్లె మండలంలో గాలికుంట వ్యాధికి పశువులకు ఉచితంగా టీకాలు వేస్తున్నట్లు పశువైద్యాధికారి సాధుసురేష్ తెలిపారు. బుధవారం నిమ్మనపల్లె మండలంలోని రెడ్డివారిపల్లె పంచాయితీ పిట్టావాండ్లపల్లె, నిమ్మనపల్లెలో ఉచితంగా టీకాలు పశువులకువేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యశాఖ్ సిబ్బంది గురురాజు, గుర్రప్ప, మల్లికార్జునలు పాల్గొన్నారు. ఈకార్యక్రమాన్ని సెప్టెంబర్ 18వరకు కొనసాగుతుందన్నారు.

## వర్గీకరణకు వ్యతిరేకంగా నిమ్మనపల్లెలో బంద్

నిమ్మనపల్లె, ఆగస్టు 21 ప్రభాతవార్త :



మాలమహానాడు పిలుపు మేరకు మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో బుధవారం భారత్ బంద్ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ సెక్రటరీ మాణిక్యం మాట్లాడుతూ రాజ్యాంగానికి విరుద్దంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ఖండించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసేవా సంస్థ వ్యవస్థాపకులు సహదేవ, జయకుమార్, సుధాకర్, టిడిపి నాయకులు జగదీష్, గంగులప్ప, జయరామ్, జయన్న, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి సభాస్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

రైల్వేకోడూరు,ఆగస్టు 21,ప్రభాతవార్త:



రైల్వేకోడూరు నియోజకవర్గంలో మైసూరు వారి పల్లెలో ఈ నెల 23న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వస్తున్న సందర్భంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, టిడిపి ఇంచార్జ్ రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌లు సభాస్థలాన్ని పరిశీలించారుజీ సందర్భంగా కట్టుదుట్టమైన భద్రతా ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. కేవలం పాసులు ఉన్న వారికి మాత్రమే అనుమతి ఉన్నదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.నాగేంద్ర. మినీ. తిప్పన రాజశేఖర్, పసుపులేటి జయచంద్ర, గడికోట సుబ్బరాయుడు, గుండయ్య నాయుడు, టీ మణి, గిద్దలూరు భాను తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యదర్శిగా అరకటవేముల హరి నారాయణ

ప్రొద్దుఊరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:



శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరినారాయణను బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరి, బిజెపి కడప జిల్లా అధ్యక్షులు వంగళ శశిభూషన్ రెడ్డి సమక్షంలో బిజెపి కడప జిల్లా సహాయ కార్యదర్శిగా నియమించారు. ఈ సంధర్భంగా బుధవారం నియామక పత్రాన్ని ఆయనకు అందించారు. అరకటవేముల హరినారాయణ మాట్లాడుతూ కడప జిల్లా బిజెపి సెక్రటరీగా నన్ను నియమించినందుకు సగర్వంగా ఉందని, జిల్లాలో బీజేపీ పార్టీని విస్తృతం చేయడానికి అహర్నిశలు పార్టీ కోసం నా వంతు పోరాడుతానని, బిజెపి సిద్ధాంతాలు అందరికి తెలియజేసి అవినీతి రహిత సమాజం కోసం పాటుపడతానని తెలిపారు. బారతదేశాన్ని విశ్వ గురువుగా నిలపడమే లక్ష్యంగా ఏర్పడిన భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యదర్శిగా తనను నియమించినందుకు హర్షం వ్యక్తం చేశారు.

## దారుణంగా చితకబాదిన ఎస్ఐ, ఏఎస్ఐలపై చర్యలు తీసుకోవాలి

ప్రొద్దుటూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:



తన కుటుంబ సమస్యలుపై తన బార్య ఫిర్యాదును అడ్డం పెట్టుకొని తనను పిలిపించి దారుణంగా చితకబాది గాయపరిచిన కలమళ్ల ఎస్ఐ తిమోతి, ఏఎస్ఐ రమణపై చర్యలు తీసుకోవాలని బాధితుడు యాకాశి అంకన్న మొరపెట్టుకున్నారు. బుధవారం ఆయన ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ యాకాశి అంకన్న అను నేను డాక్టర్ ఎంవీఆర్ ఆర్టీపిపి నందు జేపిఏగా విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు. మా కుటుంబ సమస్యలకు సంబంధిచి తనకు తన భార్యకు గొడవల కారణంగా తన భార్య అయిన మేస కలమల్ల పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసిందన్నారు. ఈ ఫిర్యాదుతో ఎస్ఐ తిమోతి ఆమె మాటలు విని తనకు ఫోన్ చేసి మాట్లాడాలని స్టేషన్‌కు పిలిపించారని, కానీ తన వాదన వినకుండా అసభ్య పదజాలంలో దూసిస్తూ తన తరపున వచ్చిన తన తమ్ముడు అతని బార్య నీకు కూడ దూర భ్షలాడుతూ స్టేషన్ నుండి వారిద్దరిని బయటికి గెంటేశారన్నారు. అనంతరం ఎస్ఐ, ఏఎస్ఐలు ఏలపై నన్ను కూర్చొబెట్టి ఇద్దరు కానిస్టేబుల్స్ చేతులు పట్టుకొగా కాళ్లు ముందుకు చాపమని అతి దారుణంగా తిడుతు దాదాపు లాటీతో 30 సార్లు గాయపరిచారన్నారు. తనను అతి దారుణంగా గాయపరిచిన ఎస్ఐ తిమోతి, ఏఎస్ఐ రమణలపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీకి మొర పెట్టుకున్నారు. ఈ సమావేశంలో ఆయన కుటుంబసభ్యులు ఏసన్న, మేరి, సుజిలు పాల్గొన్నారు.

## పశువుల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలి

ముద్దనూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:



జాతీయ గాలికుంటు నివారణ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు మండలంలోని తిమ్మాపురం గ్రామంలో డాక్టర్ వాసా శ్రీనివాస, పశువైద్యాధికారి కొత్త్తపల్లి ఆధ్వర్యంలో నాలుగు నెలల దాటిన దూడలకు, గేదెలకు, ఆవులకు, ఎద్దులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు పశు సంవర్ధక శాఖ డిప్యూటి డైరెక్టర్ డాక్టర్ వెంకట రామిరెడ్డి హాజరై పాడి రైతులు వారి పశువులకు గాలికుంటు టీకాలు వేసుకోవడం వలన కలుగు లాబాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అనిమల్ హస్బెండ్రి అసిస్టెంట్స్ శశిరేఖ, నాగుమయ్య, యాసీన్, లావణ్య, ఆఫీస్ సబార్డినేట్ వీరేంద్ర పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించరాదు-సీఐ

ముద్దనూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:



ముద్దనూరు స్థానిక అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం నాడు కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు సీఐ దస్తగిరి బహిరంగ ప్రదేశాలలో గుంపులుగా చేరి మద్యం సేవిస్తూ అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడి పోలీసులకు పట్టుబడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో జేసీబీ సహాయంతో కంప చెట్లు, మట్టి, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి స్వచ్ఛ బారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కుందూ నదిలో పెరుగుతున్న నీటి ప్రవాహం

దువ్వూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:



కర్నూలు, నంద్యాల, నందికొట్కూరు ప్రాంతాలలో బారీ వర్షాలు కురవడంతో జిల్లాలో ప్రవహిస్తున్న కుందూ నదిలో నీటి ప్రవాహం పెరుగుతుంది. బుధవారం రాజోలి ఆనకట్ట వద్ద 15700క్యూసెక్కులు ప్రవహిస్తున్నట్లు కేసీ కాలువ అధికారులు తెలిపారు. దీంతో కుందూ నది నీటి ప్రవాహంతో కలకలలాడుతుంది. రెండు రోజుల క్రితం 12వేల క్యూసెక్కులు ఉండగా బుధవారానికి బారీగా నీటిప్రవాహం పెరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ నీరంతా ఆదినిమ్మాయిపల్లె ఆనట్కట్ట ద్వారా పోమశీలల ప్రాజెక్టుకు చేరుతుందని తెలిపారు. అలాగే జిల్లాలోని మైదుకూరు, చాపాడు కాలువలకు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. దీంతో కేసీ కాలువ ఆయకట్టు ప్రాంతంలో వరినాట్లకు రైతులు సిద్ధం అవుతున్నారు.

## విత్తనోత్పత్తి పధకంపై శిక్షణ

దువ్వూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:



దువ్వూరులోని రైతుసేవా కేంద్రం-2లో బుధవారం గ్రామీణ విత్తనోత ్పత్తి పధకంపై శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వరి బీపీటి 5204 అనే రకం వరికి సంబంధిం చిన 210బస్తాలు సబ్సిడితో దువ్వూరు, ఎంకు పల్లె, ఏకోపల్లె రైతులకు పంపిణీ చేశారు. ఈ రై తులకు గ్రామీణ విత్తనోత్పత్తి పధకం ద్వారా జరిగే ప్రయోజనాల గురించి వివరించారు. విత్తనాల సా గు, యాజమాన్య పద్దతులు, మెలకువలు వంటి వాటి గురించి వ్యవసాయ శాఖ ఏడీఓ రమణారెడ్డి వివరించారు. అలాగే మేలైన యాజమాన్య పద్దతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయ పరిధోధన సంస్థ శాస్త్రవేత్త మాధురి అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి, ఏఈ పద్మజ,గ్రామ వ్యవసాయ సహాయకులు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా బీరం సబ్బారెడ్డి నియామకం

ఖాజీపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త:



బీరం విద్యాసంస్థల అధినేత బీరం సుబ్బారెడ్డిని కడప జిల్లా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరి నియమించారు. ఈ సంధర్భంగా బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు గాను సగర్వంగా ఉందని, జిల్లాలో బిజెపి పార్టీని విస్తృతం చేయడానికి అహర్నిషలు పార్టీ కోసం నా వంతు పోరాడుతానని, బిజెపి సిద్ధాంతాలు అందరికి తెలియజేసి అవినీతి రహిత సమాజం కోసం పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా అధ్యక్షుడు శశిభూషన్ రెడ్డి పాల్గొన్నారు.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

## ఎంసెట్ ఫ్రీ కోచింగ్ ఏర్పాటు చేయాలి

పెనగలూరు, ఆగస్టు 21, ప్రభాతవవార్త :




మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధ్యార్థులకు ఫ్రీ ఎంసెట్ కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఎఐయస్‌ఎఫ్ మండల అధ్యక్షులు గానుగపెంట అమృత, కార్యదర్శి హరి ప్రశాంత్‌లు కొరారు. మండలంలోని జూనియర్ కళాశాలలో జిల్లా సహాయ కార్యదర్శి పి.బాలసుబ్రమణ్యం ఆద్వర్యంలో బుధవారం ఎఐయస్‌ఎఫ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కమిటటీ సభ్యులు మండలంలోని ఎపీ మాడల్ స్కూల్, మరియు జూనియర్ కళాశాల నందు మద్యాహ్న భోజన పథకాన్ని పన:ఏర్పాటు చేయాలని అలాగే విధ్యార్థుల కోసం ఫ్రీ ఎంసెట్ కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని తెలిపారు. నూతనంగా ఎన్నుకోవడిన వారిలో ఉపాధ్యక్షులుగా చందు, వినయ్, సహాయ కార్యదర్శులుగా హేమంత్, అక్రమ్, కోశాధికారిగా శివలను ఎన్నుకోవడం జరిగింది.

## ఇసుక ట్రాక్టర్ సీజ్ చేసిన ఎస్ఐ

వీరబల్లి, ఆగష్టు21,ప్రభాతవవార్త :

మండలంలోని మట్లి గ్రామ పంచాయితీ లోని కోదండరామస్వామి దేవస్థానం వద్దగల మాండవ్యనది నుండి మంగళవారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఎస్ఐ మోహన్ నాయక్ సమాచారం మేరకు వెళ్లి పట్టుకోవడం జరిగింది. ఆ ట్రాక్టర్ ను స్టేషన్ వద్దకు తీసుకువచ్చి కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇకపై ఎవరైనా ఈ విధంగా అక్రమంగా ఇసుక తరలిస్తే వారికి కూడా ఇదే మాదిరిగా కేసు నమేదు చేస్తామని ఎస్ హెచ్చరించారు.

## ఎయిడ్స్ రహిత సమసమాజ స్థాపనే లక్ష్యంగా పని చేయాలి

వీరబల్లి, ఆగస్టు 21, ప్రభాతవవార్త :




ప్రాణాంతక మైన ఎయిడ్స్ మహమ్మారిని పారద్రోలి ఎయిడ్స్ రహిత సమ సమాజాన్ని నిర్మిద్దాం అని మండలంలోని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అజంతుల్లా విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిపియస్‌యస్ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో మీకు తెలుసా అనే కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అజంతుల్లా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఎయిడ్స్ పై అవగాహన కల్పించి చైతన్య పరిచేందుకు యువత విద్యాంతెలు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎయిడ్స్‌తో బాధపడేవారికి మందుల కంటే తోటి వారి ఆధరణ, ఆప్యాయతలు సమాజ తోడ్పాటు, ఎంతతో అవసరం అన్నారు. ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలను విషదీకరించారు. ఎయిడ్స్ వ్యాధి గ్రస్థుల పట్ల వివక్షత, చిన్నచూపు, చూడకుండా సమాజంలో కలసిమెలసి జీవించే విధంగా అందరూ సహకరించాలని ఆయన కోరారు. అనంతరం పిసియస్‌యస్ ప్రాజెక్టు మేనేజర్ స్వాతి మాట్లాడుతూ రక్తం,తల్లిపాలు, వీర్యం మరియు యెని స్రవాలుతో హెచ్ఐవి వ్యాపిస్తుందని తెలిపారు. ఇది ముద్దులు, కౌగిలింతలు లేదా ఆహారం పంచుకోవడం ద్వారా ప్యాపించదు ఇది తల్లి నుండి బిడ్డకు కూడా ప్యాపిస్తుంది అన్నారు. ఎయిడ్స్ వ్యాధి సంక్రమించినప్పటి నుండి జ్వరం, తలనొప్పి, దద్దుర్లు, గొంతునొప్పి, ఇన్ఫెక్షన్, క్రమంగా రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తూ నిర్వీర్యం చేస్తుందని తెలిపారు. అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. అనంతరం కళశాల యన్‌యస్‌యస్ పీఓ రఘురామయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమమంలో ఎన్‌యస్‌యస్ పిఓ శ్యామ సుందర రెడ్డి, మరియు అద్యాపకులు భాస్కర్ రాజు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న గ్రామసభలు ఖచ్చితంగా నిర్వహించాలి

వీరబల్లి, ఆగస్టు 21, ప్రభాతవవార్త :



మండలంలోని ప్రతి గ్రామ పంచాయితీలో ఉపాధి హామీ పనులపై ఖచ్చితంగా ఈ నెల 23వ తేదీన నిర్వహించాలని ఎంపీడీఓ మల్లీశ్వరి, తెలిపారు. ఆయాగ్రాయాల సర్పంచుల అద్వర్యంలో ఈ గ్రామ సభలు నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా ఆ గ్రామ పంచాయితీలలో ఏఏ పనులు చేయవచ్చో ఆ పూనులకు సంబందించిన అంశాలను ప్రస్థావించి ఆ పనులను ప్రారంభించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఈపీఓఆర్‌డి రామచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ చర్చి బాధితులకు అండగా ఉంటాం

రైల్వేకోడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:



పట్టణంలోని ఎస్ఏఎల్ సి చర్చి ప్రాంగణంలో మిషనరీల బంగ్లాను కూల్చి వేతకు గురై ఇబ్బందులు పడుతున్న బాధితులకు తాము అండగా ఉంటామని వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వజారెడ్డి అన్నారు. బుధవారం చర్చి బంగ్లాను ఆయన పరిశీలించి బాధితులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎన్నో దశాబ్దాలుగా చర్చి ప్రాంగణంలో నివాసముంటున్న బాధితులను ఎటువంటి ఇబ్బందులు లేకుండా అండగా ఉంటామని ఆయన అన్నారు.అర్ధరాత్రి సమయంలో దాడులు చేయడం సబబు కాదన్నారు. కేవలం పథకం ప్రకారం చర్చి భూములను తక్కువ ధరకు కొన్ని ఎక్కువ ధరకు అమ్ముకునే దురుద్దేశంతోనే ఈ దాడులు చేస్తున్నారని వారు అన్నారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీతోను డీఎస్పీలతోనూ చర్చించి బాధితులకు న్యాయం జరిగేటట్లు చూస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భరత్, సర్పంచ్ హరికృష్ణ రెడ్డి, సిహెచ్ రమేష్ నాగేంద్ర, ఉదయ్, హేమంత్ రెడ్డి చర్చి సంఘ సభ్యులు బాధితులు పాల్గొన్నారు.

## కురబలకోటలో బంద్ నిల్

కురబలకోట, ఆగస్టు 21 ప్రభాతవార్త:

మండలంలో మాలమహానాడు భారత్ బంద్‌కు ఇచ్చిన పిలుపు ప్రభావం ఏమి లేదు. ఎస్‌సిల వర్గీకరణను నిరసిస్తూ మాలమహానాడు భారత్‌బంద్‌కు పిలుపునివ్వడంతో దాని ప్రభావం ఏమి లేదు. యదావిధిగా ప్రభుత్వ కార్యాలయాలు పనిచేశాయి. దుకాణాలు యదావిధిగా నడిచాయి, ప్రయాణ సౌకర్యాలు యదావిధిగా సాగాయి.

## 26నుంచి శ్రీక్రిష్ణ జన్మాష్టమి వేడుకలు

మదనపల్లె, ఆగస్టు 21 ప్రభాతవార్త :



మదనపల్లె శ్రీవారినగర్‌లోని శ్రీక్రిష్ణ ఆలయంలో ఈ నెల 26నుంచి శ్రీక్రిష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. రాయలసీమలోని అతిపెద్ద శ్రీక్రిష్ణ దేవాలయం మనదేనని తెలిపారు. ఏటా ఇక్కడ శ్రీక్రిష్ణాష్టవి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు. ఈనెల 26న ఉదయం 6గంటల నుంచి అభిషేకాలు జరుగుతాయని తెలిపారు.

## బైక్‌ను ఢీకొన్న ఆర్టీసి బస్సు - ఒకరి పరిస్థితి విషమం

మదనపల్లెక్రైం, ఆగస్టు 21 ప్రభాతవార్త :

ఆర్టీసి బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీ కొని ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. తాలూకా సిఐ వెంకటరమణ వివరాల మేరకు. వాల్మీకిపురం పట్టణంకు చెందిన ఈశ్వరయ్య(36) అతని బంధువు నరసింహులు(65) సొంత పనిపై ద్విచక్రవాహనంలో బుధవారం ఉదయం మదనపల్లెకు వచ్చారు. పని ముగించుకొని స్వగ్రామానికి వెలుతుండగా మార్గమధ్యంలోని కొత్తవారిపల్లె పంచాయితీ పూలవాండ్లపల్లె వద్ద ఎదురుగా వస్తున్న ఆర్టీసి బస్సు బైక్‌ను ఢీ కొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఈశ్వరయ్య, నరసింహులును స్థానికులు 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి వారికి మెరుగైన వైద్యం అందించినప్పటికి నరసింహులు ఆరోగ్యం కుదుటపడకపోవడంతో డాక్టర్ల సలహామేరకు కుటుంబీకులు అతనిని తిరుపతి రుయాకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## సీఐ మోహన్‌ను కలిసిన టీడీపీ మైనారిటి నాయకులు

ఖాజీపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త:



ఖాజీపేట మండల సీఐగా బాధ్యతలు చేపట్టిన ఆర్‌జమోహన్‌ను టిడిపి రాష్ట్ర మైనారిటి నాయకుడు సిద్ధారం ఖదిరుల్లా బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల వేసి శాలువాతో సత్కరించి శుబాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేకే బ్రదర్స్, జాఫర్, రాజాధాని అబ్దుల్లా, ఖలీల్, తౌసిఫ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## భారత్ బంద్ ప్రశాంతం

ఖాజీపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త:



ఎస్సీ, ఎస్టీల వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచిచన తీర్పును వ్యతిరేకిస్తూ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గున్నంపాటి రమణ ఆధ్వర్యంలో బుధవారం ఖాజీపేట లో బంద్ నిర్వహించారు. ఖాజీపేట బస్టాండ్ కూడలిలో మానవహారంగా నిలబడి వర్గీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ బంద్ ప్రశాంతంగా జరిగిందని మాల మహానాడు శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు సాలయ్య, వసంతరావు, పుల్లయ్య, ఏలిసా, ఏసన్న, శరత్, కిశోర్, గణేష్‌బాబు, మునిస్వామిన భాస్కర్, సుదర్శన్, ఆనందరావు, ప్రసాద్ బాబు, జెర్మియా, విధ్యార్థులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



రాజంపేట అర్బన్, ఆగస్టు 21, ప్రబాతవార్త:

జనసేనాని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్ రేపే పులపత్తూరులో పర్యటించనున్న నేపధ్యంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఏర్పాట్లను పరిశీలించారు. బుధవారం జిల్లా ఎస్పీ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ రాజుతో కలిసి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగాప్రజలకు ఇబ్బదులు కలిగే చర్యలపై కఠినంగా వ్యవహరించాలని అన్నమయ్య జిల్లా పోలీసు ఉన్నతాధికారి విద్యాసాగర్ నాయుడును తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్ రాజు కోరారు.

## రాజంపేట డీఎస్పీగా సుధాకర్

రాజంపేట అర్బన్, ఆగస్టు 21, ప్రబాతవార్త:

రాజంపేట డీఎస్పీగా ఎన్.సుధాకర్‌ను నియమిస్తూ రాష్ట్ర డిజిపి ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పని చేస్తున్న డీఎస్పీని ముందుగానే రాష్ట్ర డీజీపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించిన విశయం తెలిసిందే. కడప స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తున్న సుధాకర్‌ను రాజంపేటకు బదిలీ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

## ఎస్సీ వర్గీకరణ పాపం ముఖ్యమంత్రి చంద్రబాబుదే

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 21, ప్రభాతవార్త:



జాతీయ మాల మహానాడు నేషనల్ ప్రెసిడెంట్ గోస మనోహర్ ఆధ్వర్యంలో బుధవారం రాజీవ్ సర్కిల్‌లో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ విశయంలో సుప్రింకోర్టు ఇచ్చినటువంటి తీర్పు తక్షణమే నిలుపుదల చేయాలని భారత రాజ్యాంగం ఆరి ్టకల్ 341 ప్రకా రం ఈ తీర్పు వ్యతిరేకం, కావున ఈ భారతదేశంలో ఎస్సీ ఉపకులాలలను విడగొట్టి బీజెపికి అనుకూలమైన ఉపకులాలను తన ఓటు బ్యాం కుగా మార్చుకోవాలని బిజెపికి చెందినటువంటి అగ్ర నేతలు కుట్రలు చేస్తున్నారని, ఇచ్చినటువంటి సుప్రిం కోర్టు జడ్జీలు ఉద్యమ నాయకుడు మందకృష్ణ మాదిగను కౌగిలించుకోవడం ఏమిటని అన్నారు. ఆంధ్రప్ర దేష్లఓ కూటమి ప్రభుత్వం కూడ ఎస్సీ వర్గీకరణ ఎప్పుడెప్పుడు చేయాలని తహతహలాడుతుందని ఎస్సీ ఉప కులాలలతో చంద్రబాబు నాయుడు, పవణ్‌కల్యాన్ మాల సామాజిన మర్గానికి మనిషి వేసే కుట్రలో భాగంగానే వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిలా కన్వీ నర్ చింతల దానమ్మ, కడప జిల్లా ప్రధానకార్యదర్శి సాత్రి సురేష్, రవికుమార్, జీకే జ్యోతి, యూత్ లీడర్ శరత్‌కుమార్, రాజారావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యానేరం



పీలేరు, ఆగస్టు 21 ప్రభాతవార్తః

ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తప్పక పాటించి ప్రమాదాలను నివారించడానికి తగు జాగ్రత్తలు తీసుకుని వాహనాలు నడపాలని ఎస్సై బాలకష్ణ సూచించారు. పట్టణంలోని ఫైరో జ్ ఫంక్షన్ హాలులో ఆటోయూనియన్ లీడర్ బోదేషా ఆధ్వర్యంలో బిస్మిల్లా ఆటోయూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరై ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు గురై ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడం మనం తరచూ చేస్తున్నామని కాలం విలువైనది ప్రాణం అంతకంటే విలువైనదని వాహనాలు నడపడంలో జాగ్రత్తలు పాటించి పట్టణంలో ట్రాఫిక్ సమ స్య లేకుండా పోలీసులకు సహకరించాలని ప్రయాణికులతో గౌరవంగా నడుచుకోవాలని కోరారు. వాహ నాలు నడిపేటప్పుడు ధూమపానం, మద్యపానం, గుట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంచాలని లైసెన్సు లేనివారికి వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి ఆటో డ్రైవరు విధిగా లైసెన్సు యూనిఫామ్, ఆర్సీ, పోలీసు నెంబరు ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు రత్నకుమార్, మురళీధర్, హుమయూన్, చిరంజీవి, సోనాబయ్, ఆటోడ్రైవర్ పాల్గొన్నారు.

## ఈనెల 23నుంచి నియోజకవర్గ గ్రామ సభలు ఏర్పాటు

బద్వేలు, ఆగస్టు 21(ప్రభాతవార్త):



ఈ నెల 23 వ తేది నుంచి బద్వేలు నియోజకవర్గంలో ఉన్న 86 పంచాయతీలో గ్రామసభలు ఏర్పాటు చేయనున్నట్లు జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బసివి రమేష్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర ఆపటు చేసిన పాత్రి కేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీల గురించి అలాగే గ్రామంలో నెలకొన్న సమస్య ల గురించి మీ పంచాయతీకి వచ్చిన నిధుల గురించి అంతేగాక గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలో వివరిస్తూ గ్రామాన్ని బలోపేతం చేసుకునేందుకు ఇది మంచి అవకాశమన్నారు. కావున ఈ గ్రామసభ సమావేశంలో అందరూ పాల్గొనాలని, ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ గ్రామస్తు లకు మంచి అవకాశం కల్పించారని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సురేంద్ర, వెంకట సుబ్బయ్య రాయల్, అనిల్‌కుమార్ రాయల్, చంద్రారాయల్, ఈశ్వర్‌రెడ్డి, మదుసూధన్‌రెడ్డి, జనసైనికులు పాల్గొన్నారు.

## సర్దుబాటు నిబంధనలను సవరించాలి

బద్వేలు, ఆగస్టు 21(ప్రభాతవార్త):

రా ష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో జరుగుతున్న ఉపాధ్యాయుల పని సర్దుబాటులో ఉన్న అసంబద్ధ నిబంధనలను సవరించాలని డెమో క్రటిక్ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవి శంకర్, విద్యాధర్‌లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైస్కూల్ మరియు హైస్కూల్ ప్లస్‌లలో మిగిలి ఉన్న ఖాళీలను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేసిన తర్వాతే ఉపాధ్యాయుల పని సర్దుబాటు చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులలో సీనియర్, జూనియర్ నిర్ణయించే మెరిట్ కం రోస్టర్ విధానం పాటించకపోవడం స్కూల్ అఇస్టెంటు సర్దుబాటు కాకముందే ఎస్‌జీటీలను ఉన్నత పాఠశాలకు పంపడం సరైన పద్దతి కాదన్నారు. క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులకు అవగాహన కల్పించిన తర్వాతనే సర్దుబాటు ప్రక్రియను చేపట్టాలని కోరారు. మిగులు ఉన్న ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్లను మండలంలో సర్దుబాటు చేయాలని కోరారు. ప్రాథమికోన్నత పాఠశాలలో 98కంటే తక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలలో కేవలం ఎస్‌జీటీలతోన 6 నుంచి 8 తరగతుల సబ్జెక్టులను చెప్పించడం సరైంది కాదని తెలిపారు. కావున ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు సంబంధం లేకుండా సబ్జెక్టులను ఆయా స్కూల్ అసిస్టెంట్లతో బోధన కొనసాగేటట్లు చేయాలని కోరారు. ప్రమోషన్లు జరిపినట్లయితే ఏ మండలంలో మిగులు ఉపాధ్యాయులు ఉండరని తెలిపారు.

## శ్రీజ డైరీ పాల ఉత్పత్తిదారులకు పాలక్యాన్లు పంపిణీ

పీలేరు, ఆగస్టు 21 ప్రభాతవార్తః



నియోజకవర్గంలోని వాల్మీకిపురం పాల శీతలీకరణ కేంద్రం పరిధిలో గల శ్రీజ మహిళా పాడి రైతులకు బోనస్‌తో పాటు 10లీటర్ల పాలక్యాన్లు మొక్కజొన్న విత్తనాలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన క్లస్టర్ మేనేజరు శేఖర్ మధుసూధన్‌రావు, వాల్మీకిపురం మేనేజరు వై.వి.నారాయణరెడ్డి పాడి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీజ డైరీ 10 సంవత్సరాల ప్రస్థానం గురించి రైతులకి వివరించారు. గత ఆర్థిక సంవత్సరంలో 200 రోజులు 500 లీటర్లు పాలు సరఫరా చేసిన సభ్యులకి 11 కోట్లా 12లక్షలు నేరుగా సభ్యుల ఖాతాలకు జమచేయడం జరిగిందన్నారు. శ్రీజ కంపెనీ అందిస్తున్న సర్వీసెస్ గురించి సభ్యులకు వివరించారు. పశువులకు సీజనల్‌గా వ్యాపించే రోగాలపై అవగాహన కల్పించి ముందు జాగ్రత్తలు తెలియజేశారు. ప్రతి మెంబరుకి ఒక మినరల్ మిక్చర్ ప్యాకెట్, క్యాల్షియం సబ్సిడీ ధరలకు అందజేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో నారాయణరెడ్డి, మనోజ్‌కుమార్‌రెడ్డి, నవీన్, పాలమిత్ర బలరాం, ధనమ్మ పాల్గొన్నారు.

## మాలమహానాడు ఆధ్వర్యంలో భారత్ బంద్ విజయవంతం

పీలేరు, ఆగస్టు 21 ప్రభాతవార్తః



వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా పీలేరులో మాలమహానాడు మండల ఉపాధ్యక్షులు బద్దె భానుప్రకాష్ యువ నాయకులు జెట్టి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వర్గీకరణ వద్దు ఐక్యత ముద్దు అని నినాదాలు చేస్తూ అంబేద్కర్ సర్కిల్ నుంచి పూలే విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండు సర్కిల్ నందు గంటకుపైగా రోడ్డుపై బైటాయించి ధర్నా నిర్వహంచడంతో బస్టాండు నుంచి నాలుగురోడ్ల కూడలి వరకు ట్రాఫిక్ అంతరాయం కావడంతో సీఐ జోక్యంతో మలమాహానాడు నాయకులు ధర్నా విరమించారు. ఈసందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్‌కుమార్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమత తేజ, ఏఐవైఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ దళితుల ఐక్యతను దెబ్బ తీసేవిధంగా ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కాదని దళితులను విడగొట్టేందుకు రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు కుట్రలు చేస్తూ ఇచ్చిన తీర్పు అని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన హక్కుల కోసం బంద్ చేపట్టామని ఎస్సీ, ఎస్టీ విభజన క్రిమిలేయర్ మీద సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఇటీవల దేశ వ్యాప్తంగా మహిళలు, వద్దులు, పసిపాపలపై చిన్నారులపై మణిపూర్, అల్లర్లతో పాటు కోల్‌కత్తాలో ఆర్‌జీకార్ ప్రభుత్వ వైద్య పాఠశాలలో మహిళా వైద్యురాలిపై జరిగిన సామూహిక అత్యాచారం హత్య రైతులపై నల్ల చట్టాలకు వ్యతిరేకంగా మాలమహానాడు ఆధ్వర్యంలో భారత్ బంద్ నిర్వహించడం జరిగిందని బంద్‌కుసహకరించిన ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యంకు ప్రజలకు పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలిపారు. పై కార్యక్రమంలో అత్తార్‌బాషా, స్టాంపు వెండర్ సాదిక్, మహిళా నాయకురాలు గుండ్లూరు రాజేశ్వరి, హేమలత, మాలమహానాడు నాయకులు మల్లికార్జున, సదాశివ, ఎన్ఎస్‌యుఐ నాయకులు సాయిసంపత్‌కుమార్, లోకనాథం, రెడ్డెప్ప, రవికుమార్, శ్రీరాములు, నాగరాజు, రాజశేఖర్, రవిచంద్ర, పురుషోత్తం, దామోదర్, సురేంద్ర, హరినాథ్, సహదేవయ్య, గుండ్లూరు జయరామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అమ్మాలి

తొండూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త ః



రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రయించాలని తొండూరు మండల వ్యవసాయాధికారి మధుసూధన్‌రెడ్డి సూచించారు. తొండూరులోని పలు ఎరువుల దుకాణాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. యజమానులకు సలహాలు, సూచనలు ఇచ్చారు.

## తహసీల్దారును కలిసిన టీడీపీ నాయకులు

తొండూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త ః



తొండూరు తహసీల్దారుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి.రామచంద్రుడును మండలంలోని టీడీపీ నాయకులు కలిశారు. ఇనగలూరుకు చెందిన తెదేపా యువ నాయకులు మోరంరెడ్డి సమర సింహారెడ్డి, హరికిషోర్‌రెడ్డిలు బుధవారం మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దారు రామకృష్ణారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కుమారి, ఇనగలూరు వీఆర్వో ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**- ఎస్సైకి సన్మానం ః** తొండూరు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బి. పెద్ద ఓబన్నను పలువురు వైకాపా నాయకులు కలిసి సన్మానించారు. సింహాద్రిపురం వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ గుజ్జుల నాగేశ్వరరెడ్డి, వైకాపా తాలూకా ప్రధాన కార్యదర్శి దశరథరామిరెడ్డిలు బుధవారం ఎస్సైని కలిసి శాలువాలతో సత్కరించారు.

## లక్కిరెడ్డిపల్లె సిఐ గా బాధ్యతలు స్వీకరించిన టి.వెంకట కొండారెడ్డి

లక్కిరెడ్డిపల్లె,ఆగష్టు 21,ప్రభాతవార్త:



లక్కిరెడ్డిపల్లె సిఐ గా టి.వెంకట కొండారెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు సాధారణ బదిలీల్లో భాగంగా సత్య సాయి జిల్లా పుట్టపర్తి నుంచి లక్కిరెడ్డిపల్లెకు జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఎర్రచందనం అక్రమ రవాణా, గుట్కా, స్మగ్లింగ్, గంజాయి అక్రమ రవాణా చేయువారుపై కేసులు బనాయించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా చట్టాలను అతిక్రమించి సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. యువత ఎక్కువ చెడు వ్యసనాలకు బానిసవుతున్నారని వారందరినీ ఒక గాడిలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు.

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి



లక్కిరెడ్డిపల్లె,ఆగష్టు 21,ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు తెదేపా నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బండల పరిధిలోని దప్పేపల్లి పంచాయతీ జాంద్రపల్లె ఉన్నత పాఠశాలని సందర్శించారు. ఉపాధ్యయులు విద్యార్థులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కోసం పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయం చేస్తామన్నారు విద్యా అభివృద్ధికి కమిటీ సభ్యులు కృషి చేసి అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు ఎం అంకన్న తెలుగు యువత మండల అధ్యక్షుడు పకీరయ్య ఉమామహేశ్వర్ రెడ్డి కృష్ణమనోహర్ రెడ్డి ఓబులేష్ యాదవ్ చలపతి రమేష్ చంద్రశేఖర్ శ్రీను రఫీ ప్రసాద్ సాద్దేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తాం

జమ్మలమడుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త:



జమ్మలమడుగు పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో ఉన్న పీఆర్ హైస్కూలు ఆవరణలో ఉన్న వర్షపు నీరు తొలగించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూస్తామని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సతీమణి అరుణమ్మ హామీ ఇచ్చారు. అలాగే పెద్దముడియం క్లస్టర్ పాఠశాలను కూడా పరిశీలించి సమస్యలను పరిష్కరించేలా చూస్తామన్నారు. ఉపాధ్యాయులతో చర్చించి సమస్యల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గోన పురుషోత్తంరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోండి

వేంపల్లె, ఆగస్టు 21, ప్రభాతవార్త ః



వేంపల్లెలోని పలు ప్రాంతాలలో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని వేంపల్లె మండల టీడీపీ కన్వీనరు రామమునిరెడ్డి, మండల మైనార్టి కన్వీనరు తెలంగాణ వలి, వెల్డింగ్ బాష, విజయ్, రెడ్డెయ్య, తదితరులు ఫిర్యాదు చేశారు. తహసీల్దారును బుధవారం వారు కలిసి వినతిపత్రం సమర్పించారు. అశోక్‌నగర్‌లో ఒక వ్యక్తి దాదాపు 8.10సెంట్ల స్థలంలో అక్రమ కట్టడాలు కట్టారన్నారు. అలాగే రాజీవ్‌నగర్ కాలనీలో చాలామంది స్థలాలను అక్రమించి కట్టడాలు కట్టారని, వీటన్నింటిపై దృష్టి పెట్టి నిరుపేదలకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఎమ్మెల్సీ చొరవతో ట్రిపుల్‌ఐటీకి ఆంబులెన్స్



వేంపల్లె, ఆగస్టు 21, ప్రభాతవార్త ః

పట్టభద్రుల ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి చొరవతో ఆర్.కె.వ్యాలీ ట్రిపుల్‌ఐటీకి మరో ఆంబులెన్స్ ఏర్పాటు చేసినట్లు టీడీపీ నేత జి.వి.రమణ వెల్లడించారు. బుధవారం ఆర్.కె.వ్యాలీ ట్రిపుల్‌ఐటీ డైరెక్టరు కుమారస్వామి గుప్తాకు ఆంబులెన్స్ వాహనాన్ని అప్పగించారు. ఈ సందర్భంగా జి.వి.రమణ మాట్లాడుతూ ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి ఇటీవల ట్రిపుల్‌ఐటీని సందర్శించిన సమయంలో ఇక్కడ 8వేల మంది విద్యార్థులతో పాటు సుమారు 1000మంది ఉద్యోగులు ఉన్నారని, కేవలం ఒక ఆంబులెన్స్ మాత్రమే ఉన్నందున విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన అవసరాలు తీర్చలేకపోతున్నట్లు సిబ్బంది ఆయన దృష్టికి తెచ్చారన్నారు. ఈ విషయాన్ని కలెక్టరు దృష్టికి ఎమ్మెల్సీ తీసుకువెళ్లడంతో ట్రిపుల్‌ఐటీకి అదనంగా మరో ఆంబులెన్స్ ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీయూకేటీ అడ్మిషన్ల కన్వీనరు ప్రొఫెసర్ అమరేంద్ర సంద్రా, ట్రిపుల్‌ఐటీ పరిపాలనాధికారి రవికుమార్, టీడీపీ నాయకులు దేశం సుబ్బారెడ్డి, భానుకిరణ్, పోతిరెడ్డి శివ, కృష్ణారెడ్డి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల శిక్షణ కార్యక్రమం విజయవంతం

కలికిరి, ఆగస్టు 21, ప్రభాతవార్త:



మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో గత 3 రోజులుగా సర్పంచులకు, కార్యదర్శులకు జరిగిన శిక్షణ కార్యక్రమం బుధవారంతో విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణలో పంచాయతీల అభివృద్ధికి తయారు చేసిన ప్రణాళికలపై అదే విధంగా వ్యర్థ పదార్థాలతో సంపద ఏవిధంగా సృష్టించాలి, పంచాయతీలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనేఅంశాలపై ప్రభుత్వం సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం ఇచ్చింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగయ్య మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని, పంచాయతీల అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకొని ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పంచాయతీలను మరింత అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ పరశురాం, సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, జూనియర్ అసిస్టెంట్ సయ్యద్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. రీసోర్సు పర్సన్ శేషగిరికుమార్ సర్పంచులు, కార్యదర్శులకు గత 3 రోజులుగా శిక్షణ ఇచ్చారు.

## ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు మెరుగైన వసతులు కల్పించాలి

జమ్మలమడుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త:



జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సతీమణి అరుణమ్మ పేర్కొన్నారు. బుదవారం ఉదయం జమ్మలమడుగు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అరుణమ్మ ౦ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స అందించే విధానం గురించి రోగులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. వసతులు, వైద్యంపై నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోన పురుషోత్తంరెడ్డి, కౌన్సిలర్ శివలింగారెడ్డి, బిర్రు సంతోష్, ఓబుల్‌రెడ్డి, సుబ్బరాయుడు, బండి సుబ్బరాయుడు, సయ్యద్, శివ, వైద్య సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







వార్త

రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

| అన్నమయ్య జిల్లా | కడప జిల్లా |
|---|---|
| సుండుపల్లె, వాయల్పాడు, కలకడ, మొలకలచెరువు | ఒంటిమిట్ట, కమలాపురం, చెన్నూరు, యర్రగుంట్ల, అట్లూరు, సిద్ధవటం, బద్వేలు రూరల్, కలసపాడు |

మీ పూర్తి బయోడేటాతో 24వ తేది శనివారం క్రింది చిరునామాలో సంప్రదించగలరు

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086